ఆంధ్రజ్యోతి ప్రవాస

# డల్లాస్‌లో 'ధిరుక్ ధిరుక్ తిల్లానా' మ్యూజిక్ ఆల్బమ్ విడుదల



డల్లాస్: విదేశాల్లో ఉన్నా తమలోని సంగీత కళను ప్రవాసులు ప్రదర్శిస్తున్నారు. రాజశేఖర్ సూరిభొట్ల అనే సంగీత కళాకారుడు స్వరపరిచిన 'ధిరుక్ ధిరుక్ తిల్లానా' మ్యూజిక్ ఆల్బన్‌ను ఇండియన్ అమెరికన్ ఫ్రెండ్‌షిప్ కౌన్సిల్ అధ్యక్షుడు ప్రసాద్ తోటకూర ఆవిష్కరించారు. డల్లాస్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి దాదాపు 250 మందికి పైగా సంగీత ప్రియులు హాజరయ్యారు. పద్మ ఖమ్మంకార్ ఎగ్జిగ్యూటివ్ ప్రొడ్యూజర్‌గా వ్యవహరించిన ఈ మ్యూజిక్ ఆల్బమ్‌లో ఆరు విభిన్న జోనర్లకు సంబంధించిన పాటలు ఉన్నాయి. ప్రముఖ సింగర్ సంతోష్ ఖమ్మంకార్ ఈ పాటలను పాడారు. లక్ష్మీ నాగ్ సూరిభొట్ల, శ్రీనివాస మౌలి చెరో రెండు పాటలకు లిరిక్స్ అందించగా, చంద్రబోస్, వడ్డేపల్లి కృష్ణ చెరో పాటకు లిరిక్స్ అందించారు. నవీన్, రాజ్‌శేఖర్, రాజ, కల్యాణ్, కిరణ్, సిరిల్ ఎమ్ తదితరులు ఆర్కెస్ట్రాను సమకూర్చారు. ఈ మ్యూజిక్ ఆల్బమ్‌ను స్వర్ సింధు స్టూడియోస్ విడుదల చేసింది.

ఈ మ్యూజిక్ ఆల్బమ్‌ను తీసుకురావడంలో రాజ్‌శేఖర్ సూరిభొట్ల కృషిని ప్రసాద్ తోటకూర అభినందించారు. స్థానికంగా ఉన్న తెలుగు యువతలో టాలెంట్‌ను గుర్తించి, ప్రోత్సహించినందుకు సూరిభొట్లను ప్రశంసించారు. ఇలాంటి అరుదైన కార్యక్రమాల్లో మరింత మంది యువత పాల్గొనాలని సూచించారు. ఈ ఆల్బమ్‌ను రూపొందించేందుకు సాయపడిన ప్రతి ఒక్కరికి సూరిభొట్ల కృతజ్ఞతలు తెలిపారు. నరసింహా రెడ్డి ఉరిమిండి, సుబ్రహ్మణ్యం జొన్నలగడ్డ, శారద సింగిరెడ్డి, శ్రీనివాస్ ప్రభల, నాగలక్ష్మి శాంతనగోపాలం, లక్ష్మీ నాగ్ సూరిభొట్ల.. మ్యూజిక్ ఆల్బమ్‌లోని ఒక్కో పాటను విడుదల చేశారు. ఆర్పీ పట్నాయక్, సురేష్ మాధవపెద్ది, చంద్రబోస్, వడ్డేపల్లి కృష్ణ, శ్రీనివాస్ మౌళి, శ్రీ కృష్ణ తదితరులు తమ అభినందనలను వీడియో మెసేజ్ ద్వారా పంపించారు. పరిమళ మర్పాక ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ఎంతగానో శ్రమించారు. ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేసిన ప్రత్యేక అతిథికి, వీడియో, ఆడియో టీమ్‌కు, వాలంటీర్స్‌కు సూరిభొట్ల, కమ్మంకార్ కుటుంబాలు కృతజ్ఞతలు తెలిపాయి.